క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కవిటి: మండలంలోని బొరివంక సబ్‌స్టేషన్ పరిధి ఇద్దివానిపాలెం ఫీడర్‌లో పెద్దకర్రివాని పాలెం, బట్టివానిపాలెం, చిన్నకర్రివానిపాలెం గ్రామాలకు వెళ్లే విద్యుత్‌లైన్ల మరమ్మతులు చేపడుతున్నారు. దీంతో బుధవారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్న విద్యుత్‌శాఖ వర్గాలు మంగళవారం తెలిపాయి. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

ఉపకార వేతనాలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

సోంపేట: మండల కేంద్రం సోంపేట ఆదర్శ పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చిన్నాజీ వర్మ మంగళవారం తెలిపారు. నడుపూరు శృతి, మాస్టీల శ్రీజ, జెర్రి సంజయ్‌లు స్కాలర్‌షిప్‌కు ఎంపికైనవారిలో ఉన్నారన్నారు. వీరిని ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

కంచమ్మతల్లికి పూజలు



కంచమ్మతల్లికి కొబ్బరికాయలతో మొక్కులు చెల్లిస్తున్న టీడీపీ నేతలు

కంచిలి: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంపై మండల కేంద్రం కంచిలిలో టీడీపీ నాయగులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా కంచిలిలో కొలువై ఉన్న కంచమ్మతల్లి అమ్మవారికి 101 కొబ్బరి కాయలను కొట్టి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మురళీమోహన్ పట్నాయక్, మాజీ సర్పంచ్ పైల పురుషోత్తం రెడ్డి, కొర్రాయి కురయ్య ఉన్నారు.

విజయగణపతికి విశేష పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో విజయగణపతికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం పాలతో అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు.

సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు

శ్రీకాకుళం కల్చరల్ : బలగలోని బాలత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో మంగళవారం సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు నిర్వహించారు. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి పూజలు చేశారు.

భద్రమ్మ తల్లి ఆలయంలో పూజలు



ప్రత్యేక అలంకరణలో భద్రమ్మతలి

శ్రీకాకుళం కల్చరల్: బలగ భద్రమ్మతల్లి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవకులు ఆధ్వర్యంలో అమ్మవారికి ముర్రాట్లు సమర్పించారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

రిమ్స్ అన్నదాన పథకానికి విరాళం



విరాళం అందిస్తున్న భోజ్‌కుమార్

శ్రీకాకుళం కల్చరల్: రిమ్స్‌లో అమలవుతున్న అన్నపూర్ణ నిత్యాన్నదాన పథకానికి హయాతినగరానికి చెందిన కిల్లాన భోజ్‌కుమార్ తన కుమారుడు పెళ్లి రోజు సందర్భంగా రూ.10 వేలు విరాళం మంగళవారం అందించారు. ఈ విరాళాన్ని సంఘం కార్యదర్శి ఫల్గుణరావుకు అందించారని సంఘ అధ్యక్షుడు గంగుల రమణబాబు, జిల్లా అధ్యక్షుడు సూర రామచంద్రరావు తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

బూర్జ: ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని బూర్జ ఎస్‌ఐ జి.వి.ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి విజయోత్సవ ర్యాలీలు, ఎదుట వ్యక్తులకు కించపరుస్తూ ప్రోగ్రామ్‌లు వంటివి నిర్వహించడానికి ఎటువంటి అనుమతులు లేవన్నారు. ప్రస్తుతం 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ వేడుకలను తమ వ్యక్తిగత ప్రదేశాల్లోనే నిర్వహించుకోవాలన్నారు.

ఉత్కంఠ పోరులో టీడీపీ గెలుపు

- టెక్కలి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి అచ్చెన్నాయుడు 34,435 ఓట్లు మెజారిటీతో విజయం



టెక్కలి ఎమ్మెల్యేగా విజయం సాధించిన అచ్చెన్నాయుడును కౌంటింగ్ హాల్‌లో అభినందిస్తున్న శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడు



టెక్కలిలో టీడీపీ అభ్యర్థి కె.అచ్చెన్నాయుడు విజయోత్సవ ర్యాలీ

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల లెక్కింపు ఫలితాల్లో భాగంగా టెక్కలి నియోజకవర్గంలో ప్రధానంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, కూటమి అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు మధ్య ప్రతీ రౌండ్‌లో ఉత్కంఠత చోటు చేసుకుంది. కొన్ని రౌండ్లలో దువ్వాడ శ్రీనివాస్ గట్టి పోటీగా నిలిచారు. చివరగా 24 రౌండ్లు అనంతరం టీడీపీ అభ్యర్థి అచ్చెన్నాయుడు 34,435 ఓట్లు మెజారిటీతో విజయం సాధించారు. అచ్చెన్నాయుడు నిమ్మాడ నుంచి టెక్కలి వరకు విజయోత్సవ ర్యాలీను నిర్వహించారు. మొత్తం 24 రౌండ్లు వారీగా ప్రధాన అభ్యర్థుల ఫలితాలను ఒక్కసారిగా పరిశీలిస్తే...

- పోస్టల్ బ్యాలెట్‌లో టీడీపీ అభ్యర్థి అచ్చెన్నాయుడుకు 2,741 ఓట్లు రాగా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌కు 1206 ఓట్లు పడ్డాయి. మొత్తంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌కు 73,488 ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థి అచ్చెన్నాయుడుకు 1,07,923 ఓట్లు పడ్డాయి. దీంతో 34,435 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి కిల్లి కృపారాణికి 2,684 రాగా, నోటాకు అత్యధికంగా 7,342 ఓట్లు పడ్డాయి. ఇందులో పోస్ట బ్యాలెట్ ద్వారా 3,682 మంది నోటాకు ఓటు వేయడం గమనార్హం. బీఎస్పీ అభ్యర్థి చింతాడ శ్రీనివాస్‌కు 794, జేబీఎస్ అభ్యర్థి బైపల్లి పరమేశ్వరావుకు 386, స్వతంత్ర అభ్యర్థులు అట్టాడ రాజేష్‌కు 614, గెడ్డవలస రాముకు 482 ఓట్లు పడ్డాయి.

రౌండ్	వైఎస్సార్‌సీపీ	టీడీపీ
1	2,656	3,261
2	2,822	3,002
3	2,331	2,912
4	2,288	2,630
5	3,931	5,274
6	2,659	3,520
7	3,025	3,815
8	3,101	6,022
9	3,257	4,931
10	4,202	4,342
11	3,705	4,900
12	3,139	5,270
13	3,077	4,513
14	2,915	5,968
15	3,218	5,308
16	2,797	5,323
17	3,228	5,426
18	3,880	5,272
19	3,094	5,667
20	3,974	4,814
21	2,566	6,497
22	3,958	4,082
23	2,165	2,223
24	294	210

● ఇచ్ఛాపురంలో..



ఇచ్ఛాపురం రిటర్నింగ్ అధికారి సుదర్శన్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందినట్టు ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న బెందాళం అశోక్

కంచిలి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో టీడీపీ నుంచి బెందాళం అశోక్, వైఎస్సార్‌సీపీ నుంచి పిరియా విజయ పోటీ చేశారు. వీరికి వచ్చిన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి నుంచి అశోక్ ఆధిక్యంతోనే ఉన్నారు. 22 రౌండ్లు పూర్తయ్యేసరికి సమీప వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయపై అశోక్‌కు 38,603 ఓట్లు మెజార్టీ రాగా, పోస్టల్, ఈటీపీబీఎస్, పీబీ+ఇటిపిబిఎస్ ఓట్లు కలిపి అశోక్‌కు 1874, విజయకు 699 ఓట్లు రావడంతో ఇందులో 1175 ఓట్లు మెజార్టీ వచ్చింది. మొత్తంగా 39,778 ఓట్లు మెజార్టీతో టీడీపీ అభ్యర్థి బెందాళం అశోక్ విజయం సాధించారు.

రౌండ్లవారీగా వచ్చిన ఓట్ల వివరాలు ఇలా..

మొదటి రౌండ్‌లో బెందాళం అశోక్‌కు 5,306, పిరియా విజయకు 3692, మెజార్టీ 1614, రెండో రౌండ్‌లో అశోక్‌కు 3,686, విజయకు 3081, మెజార్టీ 605, 3వ రౌండ్‌లో అశోక్‌కు 5,662, విజయకు 3,220, మెజార్టీ 2,442, 4వ రౌండ్‌కు అశోక్‌కు 6,628, విజయకు 3,446, మెజార్టీ 3,182, 5వ రౌండ్‌కు అశోక్‌కు 5,100, విజయకు 2,731, మెజార్టీ 2369, 6వ రౌండ్‌కు అశోక్‌కు 5,912, విజయకు 2,836, మెజార్టీ 3076, 7వ రౌండ్‌కు అశోక్‌కు 6,354, విజయకు 2,807, మెజార్టీ 3,547, 8వ రౌండ్లో అశోక్‌కు 5,274 రాగా విజయకు 2,571, మెజార్టీ 2703, 9వ రౌండ్‌కు అశోక్ 4,568, విజయ 3,299, మెజార్టీ 1269, 10వ రౌండ్‌లో అశోక్ 5,272, విజయ 3,574, మెజార్టీ 1698, 11వ రౌండ్‌లో అశోక్ 5,590, విజయ 4,344, మెజార్టీ 1246, 12వ రౌండ్‌లో అశోక్ 4,210, విజయ 3,560, మెజార్టీ 650, 13వ రౌండ్లో అశోక్ 3,500, విజయ 3,805, మెజార్టీ 308, 14వ రౌండ్‌లో అశోక్ 3,833, విజయ 3,459, మెజార్టీ 374, 15వ రౌండ్లో అశోక్ 4,783, విజయ 3,180, మెజార్టీ 1603 వచ్చాయి. 16వ రౌండ్‌లో అశోక్‌కు 4,821, విజయ 4230, మెజార్టీ 591, 17వ రౌండ్లో అశోక్ 5,364, విజయ 3,143, మెజార్టీ 2,221, 18వ రౌండ్లో అశోక్ 6,157, విజయ 3,305, మెజార్టీ 2,852, 19వ రౌండ్లో అశోక్ 5,461, విజయ 2,596, మెజార్టీ 2,865, 20వ రౌండ్‌లో అశోక్ 5,257, విజయ 3,440, మెజార్టీ 1817, 21వ రౌండ్‌లో అశోక్ 3,858, విజయ 2,654, మెజార్టీ 1204, 22వ రౌండ్‌లో అశోక్ 2,142, విజయ 1157, మెజార్టీ 985 వచ్చాయి. మొత్తం ఈవీఎంలలో 22 రౌండ్లకు వచ్చిన ఓట్లలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయపై టీడీపీ అభ్యర్థి బెందాళం అశోక్ 38,603 ఓట్ల మెజార్టీ దక్కింది.



చిలకపాలెంలోని శివానీ ఇంజినీరింగ్ కళాశాల కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియలో సిబ్బంది

ఇచ్ఛాపురంలో అశోక్ హ్యాట్రిక్ విజయం

కంచిలి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వరుసగా మూడుసార్లు గెలిచి టీడీపీ అభ్యర్థి బెందాళం అశోక్ హ్యాట్రిక్ సాధించారు. ఈయన 2014లో నర్తు రామారావుపై, 2019లో పిరియా సాయిరాజ్, తాజాగా జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయపై విజయం సాధించారు.

● పలాసలో టీడీపీ హవా..

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషా విజయం సాధించారు. మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో మొదటి నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సీదిరి అప్పలరాజుపై ఆధిక్యతను చాటుకున్నారు. పలాస నియోజకవర్గంలో 284 పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు జరిగాయి. 21 రౌండ్లను 14 టేబుళ్లపై లెక్కించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజుపై టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషా 40,350 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. రౌండు వారీగా వైఎస్సార్‌సీపీ, టీడీపీ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి.

రౌండ్	వైఎస్సార్‌సీపీ	టీడీపీ
1	2,407	6,795
2	2,703	5,514
3	3,067	4,127
4	3,310	4,037
5	2,808	5,987
6	2,650	6,509
7	2,641	4,682
8	3,268	4,356
9	3,947	4,267
10	3,452	4,386
11	2,546	4,180
12	3,272	4,867
13	2,910	2,985
14	3,150	4,096
15	3,601	4,942
16	3,013	4,933
17	2,972	7,141
18	2,670	4,144
19	2,448	5,081
20	2,892	5,046
21	578	1513
	61,210	1,01,560

పలాసలో పోస్టల్ ఓట్లు ఇలా..

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గంలో పోస్టల్ ఓట్లు సైతం టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషాకే అధికంగా పడ్డాయి. నియోజకవర్గంలో 2,996 పోస్టల్ ఓట్లు పోలయ్యాయి. ఇందులో టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషాకు 1972, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు 905, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబుకు 65, నగిరి శ్రీనివాసరావుకు 15, నోటాకు 20 ఓట్లు పడగా ఇతరులకు 1, 3, 5, 7 చొప్పున పడ్డాయి.

పలాసలో నోటాకు 2,742 ఓట్లు

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషాకు 1,01,560 ఓట్లురాగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు 61,210 ఓట్లు వచ్చాయి. తరువాత వేర్వేరు పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ వారికంటే నోటాకు ఓట్లు వచ్చాయి. ఇక్కడ నోటాకు 2,742 పడ్డాయి. వివరాలు ఇలా ఉన్నాయి.

పార్టీ	అభ్యర్థి	వచ్చిన ఓట్లు
కాంగ్రెస్	త్రినాథ్‌బాబు మజ్జి	1064
ఇండిపెండెంట్	దట్టి వీరాస్వామి	357
ఇండిపెండెంట్	తెలగవలస జయరాం	322
బీఎస్పీ	నగిరి శ్రీనివాసరావు	275
సీపీఐ (ఎంఎల్)(ఎల్)	పోతనపల్లి కామేశ్వరరావు	155
ఇండిపెండెంట్	కె.రమణమూర్తి	142
జైభారత్ పార్టీ	అనీల్‌రాజ్ జీఎస్ఎంఎస్	123
బీసీవై పార్టీ	అప్పలరాజు మోటూరు	65
నోటా	2,742	

శిరీషాకు ధ్రువీకరణ పత్రం అందజేత

కాశీబుగ్గ: పలాస అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించిన గౌతు శిరీషా ఎన్నికల కౌంటింగ్ హాల్‌లో ఆర్వో భరత్ నాయక్ ధ్రువీకరణ పత్రాన్ని మంగళవారం అందజేశారు. అలాగే విజయం సాధించిన తరువాత పలాసలో తన స్వగృహానికి వచ్చిన శిరీషాకు ఆమె తల్లిదండ్రులు గౌతు శ్యాంసుందర శివాజీ పూలగుచ్ఛం అందజేసి అభినందించారు.



పలాస ఆర్వో భరత్‌నాయక్ నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న శిరీషా



శిరీషాకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందిస్తున్న తల్లిదండ్రులు

రాయితీపై వరి విత్తనాలు



ఏపీ సీడ్స్ గొడౌన్‌లో ఉన్న వరి విత్తనాలు

- 1380 క్వింటాళ్ల పంపిణీకి ముందస్తు ప్రణాళిక
- రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేత

గార : ఖరీఫ్ సీజన్‌కు రైతులు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే గార మండలంలో వరి పంట సాగు కోసం భూములు దుక్కులు దున్ని సిద్ధం చేస్తున్నారు. మండల రైతాంగానికి వివిధ రకాలైన విత్తనాలు 1380 క్వింటాళ్లు కావాలని ప్రతిపాదనలు చేశారు. ఇంకా అవసరమైన వాటిని రైతాంగానికి ఇచ్చేందుకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక చేసింది. సాంబమసూరి, శ్రీకాకుళం సన్నాలు, మార్టేరు 7029 (స్వర్ణ), ఇంద్ర వంటి రకాలు పంపిణీ చేయనున్నారు. వీటిపై కేజీ విత్తనాలకు రూ.10 రాయితీ ఇవ్వనున్నారు. ఇప్పటికే ఏపీ సీడ్స్ గొడౌన్‌లో విత్తనాలు అందుబాటులో ఉంచనున్నారు. త్వరలోనే రైతు భరోసా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించనున్నామని అధికారులు చెబుతున్నారు. అనంతరం ఆర్బీకేల వద్దనే రైతులకు విత్తనాలు అందించనున్నారు. ఇప్పటికే మండలంలో రైతుల కోసం 70 క్వింటాళ్ల జీలుగు, 30 క్వింటాళ్ల కట్టిజనుము విత్తనాలను 50 శాతం రాయితీపై ఆర్బీకేల వద్ద పంపిణీ చేస్తున్నారు.

కౌంటింగ్ ఎఫెక్ట్



నిర్మానుష్యంగా ఉన్న టెక్కలిలోని వైఎస్సార్ జంక్షన్

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రభావంతో మంగళవారం టెక్కలిలో పలు ప్రధాన జంక్షన్‌లు జనసంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కొంతమంది నాయకులు జిల్లా కేంద్రంలోని శివానీ కళాశాల లెక్కింపు కేంద్రానికి చేరుకోగా, మరి కొంతమంది ఇళ్లల్లో టీవీలకు అతుక్కుపోయారు. పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా 144 సెక్షన్ అమలు చేయడంతో పట్టణంలో ప్రధాన జంక్షన్లు నిర్మానుష్యంగా కనిపించాయి.

పాతపట్నంలో దుకాణాల మూసివేత

పాతపట్నం: ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో 144 సెక్షన్ అమలులో ఉండటంతో పాతపట్నంలో మంగళవారం దుకాణాలను ఉదయం 10 గంటల తర్వాత పోలీసులు మూసివేయించారు. మెడికల్, కాయగూరలు దుకాణాలు మాత్రమే తెరిచి ఉంచారు. దుకాణాలు మూసివేయడంతో పాతపట్నం ప్రధాన రహదారి నిర్మానుషంగా కనిపించింది. సీఐ సాయితోపాటు ఎస్‌ఐ మహమ్మద్ యాసిన్ ప్రధాన కూడల్లో పోలీసు బందోబస్త్ నిర్వహించారు. ఆల్ ఆంధ్ర రోడ్డు, అంతరాబ కూడళ్లలో టీ దుకాణాలు, షాపులు మూసివేసినట్లు పోలీసులు తెలిపారు.

ఊరేగింపులు నిర్వహిస్తే చర్యలు

భామిని: ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించరాదని బత్తిలి ఎస్సై చేకూరి ప్రసాద్ అన్నారు. మండలంలోని బత్తిలి, గురండి, సింగిడి, భామిని గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద మంగళవారం పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేశారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సిబ్బందిని అప్రమత్తం చేశారు. వర్గాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు, పోస్టులు చేయవద్దని ప్రజలకు సూచించారు. గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా తీసుకోవాలన్నారు. అనవసర వివాదాలకు తావివ్వొద్దని కోరారు.

స్వతంత్ర అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతు

- నోటాకే అధిక ఓట్లు

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసిన కాంగ్రెస్, బీఎస్పీ, బీసీవైపీ, స్వతంత్ర అభ్యర్థుల కంటే నోటాకే అధిక ఓట్లు పోలయ్యాయి. 4,345 ఓట్లు నోటాకు పోలవ్వగా, వైఎస్సార్‌సీపీ తరఫున ఎంపీటీసీగా గెలుపొందిన మాసుపత్రి చక్రవర్తిరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయనకు 760 ఓట్లు పోలయ్యాయి. అలాగే బెంతు ఒరియా సామాజిక వర్గానికి చెందిన వేదవర బిసాయి బహుజన సమాజ్ పార్టీ తరఫున పోటీ చేసి 625 ఓట్లు, బీసీవై పార్టీ తరఫున పోటీ చేసిన బడ్డి ముఖలింగానికి 165 ఓట్లు, జైభీమ్‌రావ్ పార్టీ తరఫున పోటీ చేసిన లాభాల విశ్వనాథానికి 161 ఓట్లు, రైతు కుల సంఘం తరఫున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన జన్నెల సూర్యవరప్రసాదరావుకు 736 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మురపాల లక్ష్మీకి 211, మరో స్వతంత్రం అభ్యర్థి సుగ్గు చక్రవర్తిరెడ్డికు 279 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 4,345 ఓట్లు పోలవ్వగా, స్వతంత్ర అభ్యర్థులకు మొత్తం కలిపి 2,939 ఓట్లు పోలయ్యాయి.

పాతపట్నంలో వర్షం



వర్షం కురుస్తున్న దృశ్యం

పాతపట్నం: పాతపట్నం మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఉరుములతో కూడిన వర్షం కురిసింది. అచ్చుతాపురం, ప్రహరాజపాలెం, కొదూరు, బూరగాం, గంగువాడ, కొరసవాడ, రొంపివలస, ఆర్.ఎల్.పురం తదితర గ్రామాల్లో వర్షం కురిసింది.

కూటమి గెలుపు సంబరాలు

పొందూరు: రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయం సాధించడంతో ఆ పార్టీల నేతలు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా భారీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. మండలంలోని పలు గ్రామాల నాయకులు పార్టీ కార్యాలయంలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను వీక్షించారు. కూన రవి కుమార్ 19 రౌండ్‌ల తరువాత 33,285 ఓట్ల మెజార్టీతో గెలవడంతో బాణ సంచా కాల్చారు.

కొత్తూరులో..

కొత్తూరు: పాతపట్నం నియోజవర్గంలో 15 ఏళ్ల తరువాత టీడీపీ ఘనవిజయం సాధించింది. మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందరావు ఎమ్మెల్యేగా విజయంసాధించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

పోటెత్తిన భక్తులు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పాతపట్నం: ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం, పాతపట్నం గ్రామదేవత నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. మంగళవారం తెల్లవారు జామునుంచే స్థానికులతోపాటు ఒడిశా ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఘటాలతో మొక్కులు చెల్లించారు. పలువురు వాహన పూజలు కూడా చేశారు.